## ఎస్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.**20-08-2024**.

### దాడి చేసిన కేసులో నిందితునికి జైలు శిక్ష విధించిన న్యాయస్థానం.

ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధి లోని అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్లో నమోదైన క్రైం.నెంబర్ 740/2023 సెక్షన్ 307 IPC కేసులో నిందితుడైన విజయవాడ సింగ్ నగర్ కు చెందిన గుంజా కృష్ణ (41 సం.), అను అతనిపై నేరం ఋజువైనందున ది.20.08.2024 వ తేదీన గౌరవనీయులైన 7వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ శ్రీ నాగేశ్వర రావు నిందితునికి తొమ్మిది నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేస్ కు సంబంధించి ది.24.11.2023 తేదిన సాయంత్రం సమయంలో దుర్గగుడి చైర్మెన్ అయిన కర్నాటి రాంబాబు తన తండ్రి గారు చనిపోయిన సందర్భంగా అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని స్మశానంలో తన తండ్రి గారి సమాధి వద్ద ప్రతిరోజు లాగా దీపం పెట్టి బయటకు వచ్చి కాళ్ళు కడుక్కొని వస్తున్న సమయంలో స్మశానంలో పనిచేసే ఇద్దరు వ్యక్తులు డబ్బులు అడుగగా చెరొక 100 ఇచ్చినట్లు, మరొక వ్యక్తి అడుగగా ఇంకా డబ్బులు కావాలని అడుగగా చిల్లర లేదని చెప్పి వెళుతున్న సమయంలో సదరు వ్యక్తి స్మశానం లోపల బయటకు వస్తూ గాజు సీసా బాటిల్ పగలగొట్టి గాజు ముక్కతో పొట్ట ఎడమ బాగంలో పొడిచినట్లు ఇచ్చిన రిపోర్ట్ పై అజిత్ సింగ్ నగర్ పోలీస్ వారు క్రైం.నెంబర్ 740/2023 సెక్షన్ 307 IPC కేసుగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారు.

దర్యాప్తులో బాగంగా సదరు సంఘటనపై దర్యాప్తు చేసి ది.29.11.2023 తేదిన నిందితుడైన విజయవాడ సింగ్ నగర్ కు చెందిన గుంజా కృష్ణ (41 సం.), ను అప్పటి అజిత్ సింగ్ నగర్ సబ్ ఇన్స్పెక్టర్ దుర్గాదేవి అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపెట్టడం జరిగింది. తదుపరి దర్యాప్తును పూర్తి చేసి చార్జ్ షీట్ వేయడం జరిగింది.

విచారణ అనంతరం పైన తెలిపిన కేసులో నిందితుడైన విజయవాడ సింగ్ నగర్ కు చెందిన గుంజా కృష్ణ (41 సం.), అను అతనిపై నేరం ఋజువైనందున ది.20.08.2024 వ తేదీన గౌరవనీయులైన 7వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ శ్రీ నాగేశ్వర రావు నిందితునికి తొమ్మిది నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై. జేమ్స్ గారు, సి.యమ్.ఎస్. ఇన్స్పెక్టర్ సత్య శ్రీనివాస్ , అజిత్ సింగ్ నగర్ ఇన్స్పెక్టర్ మరియు సి.యమ్.ఎస్. సిబ్బంది పర్యవేక్షణలో 09 మంది సాక్షులను విచారించడం జరిగింది.